విరిసినది వసంత గానం వలపుల పల్లవిగా ||2||

మనసే మందారమై వయసే మకరందమై అదేదో మాయచేసినది

విరిసిన ది వసంతగానం వలపుల పల్లవిగా....

ఝుమ్మంది నాదం రతివేదం జతకోరే భ్రమర రాగం

రమ్మంది మోహం ఒక దాహం మరులూరే భ్రమల మైకం

పరువాల వాహిని ప్రవహించే ఈవని ప్రభవించె ఆమని పులకించె కామిని

వసంతుడే చెలికాంతుడై... దరి చేరె మెల్లగా...

విరిసినది వసంతగానం వలపుల పల్లవిగా

ఋతువు మహిమేమో విరితేనె జడివానై కురిసె తీయగా

లతలు పెనవేయ మైమరిచి మురిసేనూ తరువు హాయిగా

రాచిలుక పాడగా రాయంచ ఆడగా రసలీల తోడుగా తనువెల్ల ఊగగా

మారుడె సుకుమారుడై.... జతకూడె మాయగా... || విరిసినది వసంతగానం ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy